క్లుప్తంగా

విద్యార్థులకు ధ్యానంపై శిక్షణ



తాడేపల్లి రూరల్: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులకు విశ్వ ధర్మ పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఏకాగ్రత పెరుగుతుందని, శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు.

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు సీఐటీయూ సంఘీభావం

తాడేపల్లి రూరల్ : ప్రభుత్వం వెంటనే స్పందించి ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు అన్నారు. బ్రహ్మానంద పురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యను పరిష్కరిస్తే వందలాది కుటుంబాలు రుణపడి ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూరగ అంకయ్య, స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కూరపాటి స్టీవెన్, ఎం. ఆశీర్వాదం, యెహోషువ, బాషా, సుభాని, నవనీతం, అన్నమ్మ, దుర్గాభవాని, రమణ, శివకుమారి పాల్గొన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు



మేడికొండూరు: మండల పరిధిలోని పేరిచర్ల ఆపిల్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాపన మినిస్ట్రీస్ ప్రసంగీకులు ఏసురత్నం పాల్గొన్నారు. మానవ సంబంధాలు వాటి విలువలు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవం మతం కాదు సన్మార్గం అని తెలిపారు. ఇరుగు పొరుగువారితో దయ, ప్రేమ, కరుణ కలిగి ఉండాలనే భావన పిల్లలందరిలో తల్లిదండ్రులు కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీఐటీలో ముగిసిన అంతర్జాతీయ సమావేశం



తాడికొండ: వీఐటీ - ఏపీ విశ్వ విద్యాలయంలో 'వాటర్ అండ్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం నెక్స్ట్ జనరేషన్ సస్టేనబుల్ మెటీరియల్స్'పై గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటీ హైదరాబాద్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సీహెచ్. సుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేశారు. నీరు–శక్తికి సంబంధించిన అత్యవసర సవాళ్లపై చర్చించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పరిశోధకులు, విద్యావేత్తలను ఒకే చోట చేర్చడం ఈ సదస్సు లక్ష్యమని ఆయన తెలిపారు. కెమిస్ట్రీ, మెటీరియల్ సైన్స్, కెమికల్, మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటేషనల్ స్టడీస్ భిన్న శాఖల నుంచి పరిశోధకులు చర్చించడానికి వీలు కలిగిందని తెలిపారు. రసాయన శాస్త్రం ప్రాథమిక అవగాహనను అన్వేషించడం ద్వారా వినూత్న పరిష్కారాలు కనుగొనేందుకు ఇది దోహదం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస్, కన్వీనర్లు ముత్తు ప్రభు, సచిల్ శర్మ, ఇల్లా రమాకాంద్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేస్ బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



మేడికొండూరు: రాష్ట్రస్థాయి అండర్- 17 బేస్ బాల్ పోటీల్లో మందపాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు శాంత భూలక్ష్మి తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన వెన్నెల, పావని నాగలక్ష్మి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కడియం జయరావు మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థినులు వచ్చే నెల 13 నుంచి 17 వరకు మహారాష్ట్ర నాందేడ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన జగనాభిమానం

● వాడవాడలా మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ● పలుచోట్ల కేక్ కటింగ్‌లు, అన్నదానాలు ● వైఎస్సార్ సీపీ కార్యాలయాల్లో వైభవంగా వేడుకలు

మంగళగిరి: ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల గుండెల్లో గూడు కట్టుకున్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని మంగళగిరి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పేర్కొన్నారు. నగర పరిధిలోని ఆత్మకూరు జాతీయ రహదారి వెంట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయం తథ్యమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ పేదల కోసం నవరత్నాలు, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన నాయకుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీలతో పాటు అనేక సంక్షేమ పథకాలతో పేదల సంక్షేమానికి కృషి చేసిన ఆయన రానున్న ఎన్నికలలో విజయం సాధించి సీఎం అవుతాడని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, తాడేపల్లి కన్వీనర్లు ఆకురాతి రాజేష్, బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి, మల్లవరపు సుధారాణి, సీనియర్ నాయకులు ఈదులమూడి డేవిడ్‌రాజు, ఎండీ గోరెబాబు, దర్శి విజయశ్రీ, ఈపూరి ఆదామ్, షేక్ సుభాని, వడ్డేశ్వరపు రజనీకాంత్, మున్నంగి వివేకానందరెడ్డి, కురగంగి ప్రేమ్‌కుమార్, గుంటి రాజ్యలక్ష్మి, షేక్ శ్రీను, షేక్ గౌస్, చిన్నారి, మానెం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా వేడుకలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని వైఎస్సార్ సెంటర్‌లో పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు ఈదులమూడి డేవిడ్ రాజు, ఉండ్రు కళ్యాణ్, మాజీ కౌన్సిలర్లు మాచర్ల అబ్బు, ఎండీ. ఘోరెబాబు, దర్శి విజయశ్రీ , అనుబంధ సంస్థ నాయకులు రుక్మాంగరెడ్డి, పార్వతి, ముదిగొండ ప్రకాష్, ఎలీషా, చిన్నబోతుల దుర్గారావు, గేలయ్య, మున్నంగి వివేకానందరెడ్డి పాల్గొన్నారు.

■ కుంచనపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య ఆధ్వర్యంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, నాగయ్య, ఎం. రాంబాబు, సాంబిరెడ్డి, శివనాగేశ్వరరావు, వెంకటరెడ్డి, చిలకయ్య, తాతయ్య, రవితేజ, ఏసుబాబు, రాంబాబు, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

■ పెనుమాక రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పలుచోట్ల నిర్వహించారు. పార్టీ రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య పాల్గొని కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ దామేష్ రెడ్డి, యస్‌కే. బషీర్, మేకా అంజిరెడ్డి, పులి భుజంగరావు, సుభాని, భవనం రవీంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు మేకా శివారెడ్డి, వెంకటరెడ్డి, నెమలికంటి పుల్లారావు పాల్గొన్నారు.

■ ఉండవల్లి దళితవాడ, ఉండవల్లి వైఎస్సార్ చౌక్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

■ ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, వడ్డేశ్వరం, మెల్లెంపూడి, ఇప్పటం, కొలనుకొండ, తదితర గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ కన్వీనర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మంగళగిరి: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధాశ్రమంలో శనివారం కొసనం రుద్ర పశుపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు దుప్పట్లను అందజేశారు. ట్రస్ట్ సేవలను కొనియాడారు. ట్రస్ట్ ప్రతినిధులు కొసనం వితప్ప, కొసనం శ్రీనివాసరావు, కొసనం శివప్రసాదరావు, కొసనం శ్యామలరావు



వేడుకల్లో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు



కుంచనపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య తదితరులు



ఇప్పటంలో కేట్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



దుగ్గిరాలలో అన్నదానం చేస్తున్న నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి



మేడికొండూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వేడుకలు

పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వేడుకలు


తాడేపల్లి రూరల్: దుగ్గిరాల మండల పరిధిలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దుగ్గిరాలలోని రైల్వేపేట వద్ద ఉన్న దివంగత ప్రధాని ఇందిరాగాంధీ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, శివగోపయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర



గుండ్లపాలెంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య

మేడికొండూరు : మండల పరిధిలోని గుండ్లపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం దొప్పలపూడి దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా మేడికొండూరు జెడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా, మంచి పాలకుడిగా జగన్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. న్నారు. కార్యక్రమంలో కొటికల దాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, నాయకులు పాల్గొన్నారు.



పేరేచర్లలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ వలి

■ తుమ్మపూడి, శృంగారపురం, కంఠంరాజు కొండూరు, చిలువూరు, పెదకొండూరు, కొండూరు, పెదపాలెం, చినపాలెం, మోరంపూడి తదితర గ్రామాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు.

■ పెనుమూలిలో ఎంపీటీసీ సల్మా నజీర్ దంపతులు, తుమ్మపూడి సర్పంచ్ అజీజున్ ఆధ్వర్యంలో దొంతిరెడ్డి వేమారెడ్డి, మేకతోటి అరుణ అన్నదానం చేశారు. పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హఫీజ్ అబ్దుల్ (జాన్), రంగారెడ్డి, గరికె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

■ శృంగారపురంలో రత్నం, సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నదానాన్ని దొంతిరెడ్డి వేమారెడ్డి, అరుణ ప్రారంభించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు చిలువూరి రజనీకాంత్, మోహన్‌దాస్, యస్‌కే జాన్, జానీ బాషా, సుభాని, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

■ జెడ్పీటీసీ మేకతోటి అరుణ ఆధ్వర్యంలో చుక్కవల్లివారి పాలెంలోని చర్చిలో తెల్లవారుజామున మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో దాసరి సుందరమ్మ, వీరయ్య, ఆశీర్వాదం, రమేష్ పాల్గొన్నారు.

పేరేచర్లలో వేడుకలు

మేడికొండూరు: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పేరేచర్ల శివపార్వతి కాలనీలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో 45 కేజీల కేక్ చేశారు. కార్యక్రమంలో పేరేచర్ల మాజీ సర్పంచ్ ఉప్పాల శ్రీనివాసరావు, షేక్ గాలిబ్, వార్డు మెంబర్ కృష్ణ, షరీఫ్, సయ్యద్ బషీర్, అప్పికట్ల రాజ్ కుమార్, అసఫ్ అలీ, షేక్ పోతూరి అబ్దుల్లాతో పాటు కాలనీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గరుడాచలపాలెంలో వేడుకలు

ఫిరంగిపురం: మండలంలోని గరుడాచల పాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని దివంగత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఎం.ఈశ్వరరెడ్డి, కె.మరియమ్మ, వి.సుబ్రహ్మణ్యం, వి.సిద్దయ్య, కె.శేఖరబాబు, కోటయ్య, వెంకటనారాయణ,కూచిపూడి మోషే, బాలస్వామి, దయ, ఏసురత్నం, కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాజ పుల్లయ్య నగర్‌లో వేడుకలు

మంగళగిరి: నగర పరిధిలోని కాజ పుల్లయ్యనగర్‌లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజీ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, నాలి వెంకటకృష్ణ, బ్రహ్మయ్య, శుభకర్, రవి, కిషోర్, శ్యాంబాబు పాల్గొన్నారు.

వాడవాడలా వేడుకలు

పొన్నెకల్లు(తాడికొండ): వాడవాడలా మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడికొండ మండలం పొన్నెకల్లు ఎస్సీ కాలనీ వైఎస్సార్ విగ్రహం, తెలుగు బాప్టిస్టు చర్చి వద్ద తాడికొండ సమన్వయకర్త, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. జై జగనన్న, జైజై జగనన్న అంటూ నినాదాలతో హోరెత్తించారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నపాటి సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకోగా.. వాటిని నిలిపివేయాలని పోలీసులు హుకుం జారీ చేయడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మైకులు నిలిపివేయించడం ఎంతవరకు సమంజసం ? అని పలువురు మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఇలా ప్రవర్తించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

■ నిడుముక్కలలో నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు రత్నకుమారి యేసురత్నం, బోడపాటి ధర్మరాజు, వెంకటస్వామి, రఘువరన్ పాల్గొన్నారు.

■ తాడికొండ మండలం లాం, పాములపాడు, రావెల పలు గ్రామాలతో పాటు తుళ్లూరు మండలం శాఖమూరు, లింగాయపాలెం, తుళ్లూరుతో పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కోట్లాది మంది గుండెచప్పుడు జగన్

మేడికొండూరు : కోట్లాది మంది అభిమానుల గుండెచప్పుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు (డైమండ్‌బాబు) అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మేడికొండూరు మండల పరిధిలో ఘనంగా జరిగాయి. మేడికొండూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైమండ్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లూరు వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బాజీ, ఆరిఫ్, జానీ బాషా, నాగుల్ మీరా, లూర్దు రాజు, దయాకర్, బొడ్డు చిన్న సాంబయ్య, సుబ్బారెడ్డి, జాకీర్ హుస్సేన్, కోటిరెడ్డి, సీఎం సుభాని, చంటి బాజీ, రాజేంద్రప్రసాద్, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదల ఇంటికి సంక్షేమ ఫలాలు



తాడికొండలో కేక్ కట్ చేసున్న సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు,

తాడికొండ: ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ ఫలాలు చేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, గుంటూరు నగర డెప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు (డైమండ్‌బాబు) అన్నారు. శనివారం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తాడికొండ, తుళ్లూరు మండలాల్లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. తాడికొండ బస్టాండ్ సెంటర్, రావిచెట్టు సెంటర్‌లలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. తుళ్లూరు మండలం దొండపాడులో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదలకు పండ్లు, చీరలు పంపిణీతో పాటు భారీ అన్నదానం నిర్వహించారు. సాయంత్రం తాడికొండ మండలం పొన్నెకల్లులో నిర్వహించిన కార్యక్రమాల్లో డైమండ్‌బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. ఎస్సీ కాలనీవాసులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ముప్పాళ్ల మనోహర్, సొసైటీ మాజీ చైర్మన్ వంగా పోలారెడ్డి, షేక్ నగీనా, ఉపసర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, తుళ్లూరు మండల మాజీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, నాయుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్



కేకును కట్ చేస్తున్న వనమా బాల వజ్రబాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కత్తి రేణమ్మ

ఫిరంగిపురం: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు అన్నారు. మండల కేంద్రంలోని నిర్మల్ హృదయ్ అనాథ సేవాశ్రమంలో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల వజ్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 2019నుంచి 2024 వరకు ప్రజారంజక పాలనను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని చెప్పారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆయన పని చేశారని తెలిపారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ప్రజలు ఎందుకు ఓటు వేశామా? అని ఆలోచించుకునే పరిస్థితి ఉందని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు అందాయని పేర్కొన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. నేడు ప్రజలకు అండగా నిలిచి ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్నారని వివరించారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కేకును కట్ చేశారు. నిర్మల్ హృదయ్‌లో చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తి రేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, షేక్ అబ్దుల్ గఫార్, మేడా బాబు, హేమలతారెడ్డి, పి. చిన్న, బి. అంజిరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, ఎం. సుధాకరరెడ్డి, చేవూరి రామమోహన్‌రెడ్డి, ఎస్ చిన్నప్ప, డి. మెల్కియా, డి.సురేష్, షేక్ ఖాసిం సాహెబ్, టి. కృష్ణ, మస్తాన్‌వలి, మౌలాలి, వి. రాము, ఈశ్వరరెడ్డి, బి. బ్రహ్మారెడ్డి, పి.జోసఫ్‌కుమార్, ఒ. పిచ్చిరెడ్డి, గాంధీబుడే, లక్ష్మయ్య, అయ్యప్పరెడ్డి, అమానుల్లా, సైదాసాహెబ్, మీరా, ఇజ్రాయిల్, ఆర్.రంజన్‌బాబు, వై. ఆశీర్వాదం, ఎస్. నాగరాజు, సుభాని, శ్రీనివాసరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

అమిత్ షా క్షమాపణలు చెప్పాలి



నిరసనలో పాల్గొన్న సీపీఎం, కేవీపీఎస్ నాయకులు

తాడేపల్లి రూరల్: పార్లమెంట్‌లో అంబేద్కర్ పేరును వ్యంగ్యంగా ఉచ్చరించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు పి. మధు డిమాండ్ చేశారు. శనివారం తాడేపల్లి రూరల్‌పరిధిలోని మెల్లెంపూడిలో సీపీఎం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బీజేపీ మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దూడుకు పెంచి అరాచక పాలన చేస్తోందని ధ్వజమెత్తారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, మెల్లెంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, ప్రేమ్ కుమార్, లాజర్, అప్పారావు, బాబు, ఎస్‌కే నాగుల్, ఎస్‌కే కరీం, సతీష్, మస్తాన్, రెహమాన్, వీరబాబు, శేఖర్ పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్‌లో..

అంబేడ్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని కోరుతూ శనివారం ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో సీఐటీయూ, కేవీపీఎస్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం. రవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని తెలిపారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, సీఐటీయూ రాజధాని డివిజన్ నాయకులు ఎస్. ఇమ్మానియేల్ రాజు, కంచర్ల శేషయ్య, కేవీపీఎస్ రాజధాని డివిజన్ నాయకులు బి. కోటేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు పి. గాంధీ, కె. నాగరాజు, కుంచపల్లి సూరిబాబు, చిలుకూరి బాబూరావు, కత్రి సాంబశివరావు, అంబేడ్కర్ యూత్ యువకులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను తక్షణం తగ్గించాలి

తాడేపల్లి రూరల్: కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఉండవల్లి గుంటూరు చానల్ హెడ్ స్లూయిస్ వద్ద పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని కోరుతూ విద్యుత్ బిల్లులు దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టే కరుణాకరరావు, ముగ్గురోడ్డు శాఖ కార్యదర్శి దర్శనం విజయబాబు, కేఎల్‌రావు కాలనీ కార్యదర్శి కట్ట మేరి, కీర్తి, సోమేశ్వరి, రహితుల్లా పాల్గొన్నారు.

ముందే వచ్చిన మామిడి కాయలు



తాడేపల్లి కనకదుర్గ వారధి వద్ద విక్రయిస్తున్న మామిడి కాయలు

తాడేపల్లి రూరల్ : మామిడికాయలు ముందుగానే మార్కెట్‌లో దర్శనమిచ్చాయి. శనివారం తాడేపల్లి జాతీయ రహదారి వెంబడి కనకదుర్గ వారధి వద్ద ఉలవపాడు మామిడి కాయలు అంటూ ప్లాస్టిక్ బుట్టల్లో పెట్టి డజను రూ.500 – రూ.1,000 వరకు అమ్ముతున్నారు. కర్ణాటక నుంచి తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు సమాచారం.

అనాథలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మోతడక (తాడికొండ): మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం టెక్నో క్రాట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి గుంటూరు నగరంలో ప్రభుత్వ ఆసుపత్రి, మార్కెట్ సెంటర్, బస్టాండ్ సెంటర్, ఫ్లైఓవర్లు, ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న వంద మంది అనాథలకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ కె.నాగశ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో ముందుండటం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఫణికుమార్, సీఎస్ఈ విభాగాధిపతి జి.రామచంద్రరావు పాల్గొన్నారు.